సిలికానాంధ్ర | యునీకోడ్ సాయం | పాత సంచికలు

సిలికానాంధ్ర సుజనరంజని

అంతర్జాల సాహితీ పొదరిల్లు

జూలై: 2014

జయ : ఆషాఢ మాసం

సంపుటి: 10 సంచిక: 7

సుజననీయం-సాహితీ కదంబం

తాటిపాముల మృత్యుంజయుడు

ముఖపత్రం - బాపు

ఈ మాసం సిలికానాంధ్ర

ఈ మాసం సిలికానాంధ్ర

మనబడి

తెలుగు మాట్లాట పోటీ

సారస్వతం

సద్గురువాణి - జగ్గీ వాసుదేవ్

నిత్యజీవితంలో రసాయనం

వేమూరి వేంకటేశ్వర రావు –

అన్నమయ్య కీర్తనలు – జి.బి.శంకర్ రావు

పుస్తక పరిచయం – రుద్రమదేవి

సాహిత్యంలో చాటువులు - విద్వాన్ తిరుమల పెద్దింటి నరసింహాచార్యులు

ధారావాహికలు

సుందరకాండ - డా. ఆక్కిరాజు రమాపతిరావు

మరీచికలు( 9 ) - వెంపటి హేమ

రామ నామ రుచి - ఆచార్య వి.యల్.యస్ భీమశంకరం

కథా భారతి

అనగనగా ఓ కథ - యండమూరి వీరేంద్రనాథ్

కథా విహారం - విహారి

కథ – 1 – పురుషులందు - వెంపరాల వెంకట లక్ష్మీ శ్రీనివాస మూర్తి

కథ–2 - నేను సైతం - రాధిక

కవితా స్రవంతి

ఎర్లీ - డా|| రాళ్ళబండి కవితా ప్రసాద్

హైకూలు - గోపరాజు రాధాకృష్ణ

హార్టేటాక్ – ప్రతాప వెంకట సుబ్బారాయుడు

నా ప్రియమైన గర్భాశయమా తీర్చుకోజాలని ఋణమా -

జై తెలుగు - తమిరిశ జానకి

## కవితా స్రవంతి

# హార్టేటాక్

రచన - ప్రతాప వెంకట సుబ్బారాయుడు

ఐసీయూ తలుపుకున్న కంతలోంచి
లోపలికి చూశాను
ఎవరికీ పట్టని అనాధలా నాన్న
ఏవేవో గొట్టాలు వ్రేళాడదీశారు
కంప్యూటరు స్క్రీన్ మీద కలగాపులగంగా గీతలు
నుదుటిమీది అస్పష్టమైన రాతల్లా
నిన్నటిదాకా మాతో నవ్వుతూ..తుళ్ళుతూ గడిపిన నాన్న
ఈరోజిలా అంపశయ్యమీద భీష్ముడిలా..
యముడి బ్రహ్మాస్త్రం హార్టేటాక్
వదిలితే గురితప్పకుండా గుండెకి తగులుతుంది
కార్పో'రేట్' హాస్పిటల్ అయితే సంజీవని పోస్తుందని ఆశ
ఆఘుమేఘాలమీద అంబులెన్స్ లో అక్కడికి చేరుస్తాం
ఎక్కడెక్కడినుండో డబ్బు తీసుకొచ్చి కౌంటర్లో కుప్పపోస్తాం
చావు బ్రతుకుల మధ్యనుండే సన్నని గీతని
ఎడంచెయ్యడానికి..డాక్టర్ల విశ్వ ప్రయత్నం
ఐసీయూ తలుపు తెరుచుకున్నప్పుడల్లా
అయినవాళ్ళ గుండె జారిపోతుంటుంది
'ఏ వార్త చెవినపడుతుందో' అని..
అదో మానసిక నరకం
మా నాన్న త్వరలో కోలుకుని తనకిష్టమైన
పేపర్ చదవగలడో లేడో?
కావలసింది తినగలడో లేడో?
కార్యక్రమాలు చేయగలడో లేడో?
మనుషుల్ని ఆర్థికంగా..హార్దికంగా పీల్చి పిప్పిచేసే..హార్టేటాక్
నిన్ను మార్చురీకి పంపించే సైంటిస్ట్ కోసం
ఒళ్ళంతా కళ్ళుగా ఎదురుచూస్తున్నా!

మీ అభిప్రాయాలు, సలహాలు మాకెంతో అవసరం. దయచేసి మీ అభిప్రాయం ఈ క్రింది పెట్టెలో తెలపండి.

(Please leave your opinion here)